www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 27 అక్టోబర్ 2024

5

తూర్పుగోదావరి



నర్సరీని సందర్శించిన హార్టికల్చర్ విద్యార్థులు

ప్రజాశక్తి-కడియం

వైయస్సార్ విశ్వ విద్యాలయం పరిధిలోని అనంతరాజుపేట ఉద్యాన కళాశాలకు చెందిన బిఎస్సి హార్టికల్చర్ విద్యార్థులు 92 మంది విద్యార్థులు శనివారం పల్ల వెంకన్న నర్సరీని సందర్శించారు. నర్సరీలో ఉన్న వివిధ రకాల పుష్ప, ఫల, అలంకృత మొక్కలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.



పల్ల వెంకన్న నర్సరీని సందర్శించిన విద్యార్థులు

ప్రైవేట్ వైన్స్‌తో పెరిగిన పోటీ

- యథేచ్ఛగా అమ్మకాలు నిర్వహణ
- బహిరంగ ప్రదేశాల్లోనే మద్యపానం
- మహిళలు, కాలేజీ విద్యార్థినుల ఇబ్బందులు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలో ప్రైవేట్ వైన్ షాప్స్ రాకతో బార్‌లు వెల వెల పోతున్నాయి. మొన్నటి వరకూ చక్రం తిప్పిన మద్యం సిండికేట్ ఎట్టకేలకు వెనక్కి తగ్గింది. జిల్లాలో సుమారు 25 బార్లు ఉన్నాయి. వాటిలో 15కి పైగా జిల్లా కేంద్రంలోనే నడుస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వమే మద్యం దుకాణాలు ఏర్పాటు చేసి అభాసుపాలైన విషయం విదితమే. నూతన ప్రభుత్వమూ తాము ఏ మాత్రం తీసికట్టు కాదంటూ మద్యం వ్యాపారానికి గేట్లు తెరిచింది. దీంతో జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ వైన్స్ షాపులు వెలిశాయి. ప్రైవేట్ వైన్ షాపుల నుంచి పోటీ తట్టుకునేందుకు బార్‌ల ఎదుట ధరలు తగ్గించామంటూ బోర్డులు దర్శనమిస్తున్నాయి. గతంలో మద్యం దుకాణాలతో పోల్చితే ఒకొక్క క్వార్టర్ బాటిల్‌పై బార్లలో రూ.100 వరకు ఎక్కువగా విక్రయించేవారు. బీర్లు ఒక్కో చోట ఒకొక్క రేట్‌తో విక్రయించారు. కనిష్టంగా రూ.100 ఎక్కువకు అమ్మే వారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో మద్యం విక్రయాలు పెంచుకునేందుకు బార్ల యజమానులు భారీగా ధరలు తగ్గిస్తున్నారు. తినే ఆహారంపైనా ప్రత్యేక డిస్కౌంట్‌లు ఇస్తున్నారు.ప్రైవేట్ వైన్స్ ఏర్పాటయ్యాక టైమింగ్‌ను కూడా ప్రభుత్వం పెంచింది. గతంలో ఉదయం 10 నుంచి రాత్రి 9 గంటల వరకూ మద్యం దుకాణాలు తెరిచి ఉండేవి. రాత్రి 9 గంటలకే విక్రయాలు నిలిపివేయటంతో మందుబాబులు బార్లకు క్యూ కట్టేవారు. కొత్త ప్రైవేట్ షాప్స్ ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటలు దాటిన తర్వాత కూడా షాప్‌లోనే ఉంటూ అక్రమ మార్గంలో విక్రయాలు జరుగుతున్నాయి. దీంతో అధిక ధర వెచ్చించేందుకు మందుబాబులు వెనకడుతు వేస్తున్నారు. బార్లకు వెళ్లే బదులు ప్రైవేట్ వైన్స్‌లోనే మందుబాబులు కొనుగోలు చేస్తున్నారు. బార్ అండ్ రెస్టారెంట్‌లకు లైసెన్సు కాలపరిమితి 2025 వరకూ ఉంది. ప్రైవేట్ వైన్స్ నుంచి పోటీ ఎక్కువగా ఉండటంతో బార్ అండ్ రెస్టారెంట్‌లు వెలవెలబోతున్నాయి. మొన్నటి వరకూ కింగ్‌ఫిషర్ బీరు వైన్స్ షాపులో రూ.200 ఉంటే బార్‌లలో రూ.320 చొప్పున విక్రయించారు. ప్రైవేట్ షాప్స్ నుంచి పోటీ తీవ్రంగా ఉండటంతో అదే బీర్‌ను రూ.250 నుంచి రూ.270 వరకూ తగ్గించి విక్రయిస్తున్నారు. క్వార్టర్ బాటిల్‌కు అదనంగా రూ.70 నుంచి రూ.100 వరకూ వసూలు చేసేవారు. ప్రస్తుతం పరిమితంగా అదనపు ధర తీసుకుంటున్నారు. మందులోకి తీసుకునే ఆహారంపైనా డిస్కౌంట్‌లు ప్రకటిస్తున్నారు. కొత్తగా ఏర్పాటైన వైన్‌షాపులతొలి రెండు వారాల్లోనే నిబంధనలు నీళ్లొదిలేశాయి. ఒకొక్క ప్రాంతంలో ఒకొక్క ధర ఫిక్స్‌చేసి నిర్వహకులు విక్రయాలు సాగిస్తున్నారు. జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాల్లో ఎంఆర్‌పికే విక్రయిస్తుండగా మండల కేంద్రాల్లోని దుకాణాలలో రూ.20 అదికంగా విక్రయాలుజరుగుతున్నాయి. పర్మిట్ రూమ్స్‌కు ప్రభుత్వం అధికారికంగా అనుమతులు ఇవ్వలేదు. దీంతో వైన్స్‌కు అనుబంధంగా ఏర్పాటు చేసిన వాటర్ బాటిల్లు, ఆహార పదార్థాలు తయారీ రూమ్‌లలో మద్యపానానికి అనుమతిస్తున్నారు. ఆయా రూమ్‌లలో తాగినందుకు క్వార్టర్‌కు రూ.20 చొప్పున అదనంగా వసూలు చేస్తున్నారు. అయితే అత్యధిక వైన్‌షాపులు ఇంకా పర్మిట్ రూమ్‌లు అందుబాటులోకి రాలేదు. దీంతో మందుబాబులు రోడ్లపైనే మద్యం సేవిస్తున్నారు. తాగిన అనంతరం గ్లాసులు, సీసాలు, వాటర్ బాటిల్లు రోడ్లపైనే వదిలేస్తున్నారు. దీంతో ప్రయాణికులతో పాటు మహిళలు, విద్యార్థినులు, చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



దీక్షా శిబిరాన్ని సందర్శించిన హర్షకుమార్

ప్రజాశక్తి-గోకవరం

గుమ్మళ్లదొడ్డిలో అస్సాగో ఇథనాల్ కంపెనీ వద్ద చేపట్టిన నిరవధిక దీక్షా శిబిరాన్ని మాజీ ఎంపీ జీవి హర్ష కుమార్ శనివారం సందర్శించారు. కంపెనీ వల్ల బాధితులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. కంపెనీ నుండి వచ్చే దుర్వాసన శబ్ద కాలుష్యాలు వ్యర్థ పదార్థాల వల్ల పంట పొలాలు నాశనం అవుతున్నాయని, చిన్నపిల్లల నుంచి పెద్దవారు వరకు ఊపిరి పీల్చలేకపోతున్నామని తెలిపారు. చిన్న పిల్లలకు చర్మ వ్యాధులు, గర్భిణులకు గర్భస్రావాలు వంటి సమస్యలు ఈ నాలుగు గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఈ కంపెనీ మూసేయకపోతే ఇక్కడ నుండి ఈ నాలుగు గ్రామ ప్రజలు ఊరిని ఖాళీ చేసి వెళ్లి పోవాల్సి వస్తుందని తెలిపారు. దీనిపై సంబంధిత అధికారులు, జిల్లా మెజిస్ట్రేట్, పరిశ్రమల శాఖ మంత్రి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇక్కడకు వచ్చి బాధితులు సమస్యలు తెలుసుకొని అస్సాగో కంపెనీని మూసివేయాలని ముక్తకంఠంతో కోరుతున్నామని తెలిపారు.

దీక్షా శిబిరం వద్ద మెడికల్ క్యాంపు

గుమ్మళ్ళ దొడ్డిలో అస్సాగో ఇథనాల్ పరిశ్రమనుండి వెలువడుతున్న వాయు, శబ్ద,జల కాలుష్యాన్ని నివారించాలని ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న పాటంశెట్టి శ్రీదేవి సూర్యచంద్ర, మరోతి శివగణేష్ శిబిరాన్ని అడిషనల్ డిఎం హెచ్ఒ డాక్టర్ ఎం.శ్రీహరిబాబు, డిసిహెచ్ఎస్ డాక్టర్ ఎన్.పద్మశ్రీ రాణి, గోకవరం సిహెచ్‌సి ఎండి జనరల్ ఫీజీషియన్ డాక్టర్ ఎఎన్ రోజా చైతన్య, గోకవరం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సునీల్ సందర్శించారు. నిరాహార దీక్ష చేస్తున్నవారికి బిపి, ఆర్‌బిఎస్ టెస్టులు, ఇసిజి పరీక్షలు నిర్వహించారు. ఎంపిహెచ్ఇఒ శంకర్ మాట్లాడుతూ ప్రతీ రోజు శిబిరం వద్ద వైద్య సిబ్బంది దీక్షాపరులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు.



దీక్ష చేస్తున్న వారితో మాట్లాడుతున్న హర్షకుమార్

పోలీసు ఉద్యోగాలకు మెయిన్స్ నిర్వహించాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టులపై కూటమి ప్రభుత్వం చొరవ తీసుకొని వెంటనే ఈవెంట్స్, మెయిన్స్ నిర్వహించాలని డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వై.రాము డిమాండ్ చేశారు. శనివారం స్థానిక బాలోత్సవ భవనంలో డివైఎఫ్ఐ జిల్లా విస్తత సమావేశం జిల్లా నాయకులు వి.రాంబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో రాము మాట్లాడుతూ ప్రిలిమ్స్ పరీక్షల్లో ఉత్తినత సాధించిన అభ్యర్థులకు వెంటనే ఈవెంట్స్ కండక్ట్ చేసి ఆ ప్రక్రియను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఉన్న అన్ని ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వం వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లాల యువత ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై చర్చించారు. వాటి పరిష్కారం కోసం ఆందోళన పోరాటాలు చేయాలని సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశంలో డి.అశోక్ కుమార్, జి.ప్రసన్నకుమార్, షాను, నాని, కె.వెంకట్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డివైఎఫ్ఐ నాయకులు

ఎంఎల్‌సి ఓటుకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి - గోపాలపురం

తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఓటు కోసం డిగ్రీ పట్టాదారులు దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ సిహెచ్.విద్యాపతి సూచించారు. శనివారం మండలంలోని వివిధ శాఖలకు సంబంధించిన బిఎల్ఓలతో తహశీల్దార్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తహశీల్దార్ విద్యాపతి మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు 508 దరఖాస్తులు అందాయన్నారు. ఆఫ్‌లైన్ ద్వారా 287 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా 221 దరఖాస్తు చేసుకున్నట్టు తెలిపారు. అక్టోబర్ 2021 డిగ్రీ పట్టా పొందిన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకునేందుకు అర్హత ఉందన్నారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు తమ డిగ్రీ పట్టా, ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజు ఫోటో అటెస్టడ్ జిరాక్స్ కాపీలతో ఆఫ్‌లైన్‌లో తహశీల్దార్, ఎంపిడిఒ, ఎంఇఒ కార్యాలయాల్లో అందజేయాలన్నారు. ఆయా కార్యాలయాల్లో అప్లికేషన్ ఫారాలు ఉచితంగా పొందవచ్చన్నారు. నవంబరు 6వ తేదీ దరఖాస్తు చేసుకునేందుకు ఆఖరి గడువు అన్నారు.

అధికారులు సమన్వయంతో పని చేయాలి

ప్రజాశక్తి-ఉండ్రాజవరం

ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎంపిపి పాలాటి యల్లారీశ్వరి సూచించారు. సాధారణ బదిలీల్లో భాగంగా మండలంలో అధికార బాధ్యతలు స్వీకరించిన మండల స్థాయి అధికారులు, గ్రామ కార్యదర్శులతో శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా అధికారులు, నాయకుల సమన్వయంతో మండల అభివృద్ధికి దోహదపడాలన్నారు. విలేజ్ న్యూట్రిషన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో సుమారు 10 సెంట్ల కాయగూరల పెంపకానికి అనువైన వ్యవసాయ భూమిని ఏర్పాటు చేసుకుంటే, అంగన్వాడీ కేంద్రాల్లో పంపిణీ చేసే ఆహార పదార్థాలను పండించుకుని, తద్వారా బాలింతలకు, చిన్నారులకు మరింత బలవర్ధకమైన ఆహారాన్ని అందించే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ వివివి.రామారావు, ఇఒపిఆర్‌డి ఆంజనేయ శర్మ, సీనియర్ అసిస్టెంట్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



సామాజిక తనిఖీలో మాట్లాడుతున్న పీడీ

ఉపాధి హామీ పనులపై తనిఖీ

ప్రజాశక్తి-గోపాలపురం

మండలంలో 2023-24కిగాను చేపట్టిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీలు నిర్వహించి అవకతవకలు గుర్తించినట్లు డ్వామా పీడీ ఎ.నాగమహేశ్వరరావు తెలిపారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఆయన ఉపాధి పనులపై సామాజిక తనిఖీ చేపట్టారు. మండలంలో 18 గ్రామపంచాయతీల్లో రూ.13 కోట్ల 24 లక్షలు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. 988 పనులకు గాను ఎన్ఆర్ఇజిఎస్ రూ.11 కోట్లు, పంచాయతీరాజ్ రూ.2.24 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. మండలంలో 206 పనుల్లో రూ.1,28,62,626 అవకతవకలు గుర్తించినట్లు తెలిపారు. దీనిపై విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉపాధి హామీ లక్ష్యంతో పేద ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా ఉండేందుకు సంవత్సరంలో వంద రోజులు చట్టపరంగా పని దినాలు కల్పించి వారికి వేతనాలు అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా ఎపిడి బి.రామప్రసాద్, ఎస్ఆర్‌బి.తులసి నాయుడు, ఎంపిడిఒ బిఎస్ఎస్ శ్రీనివాస్, ఎపిఒ జివి. పాల్గొన్నారు.

ఎయిడెడ్ పాఠశాలల వైభవానికి కృషి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఎయిడెడ్ పాఠశాలల పూర్వ వైభవానికి కషి చేయాలని, విద్యావ్యవస్థలో ఎయిడెడ్ పాఠశాలలకు ఘన చరిత్ర ఉందని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ రాష్ట్ర అధ్యక్షుడు బి.చిట్టిబాబు అన్నారు. స్థానిక జాంపేట లూథరన్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన సమావేశంలో చిట్టిబాబు మాట్లాడారు. విద్యా వ్యవస్థలో వచ్చిన పెను మార్పుల కారణంగా అన్ని పాఠశాలలతో పాటు ఎయిడెడ్ పాఠశాల పైన ప్రభావం పడిందన్నారు. తత్ఫలితంగా ఎయిడెడ్ పాఠశాలల్లో కూడా విద్యార్థుల రోలు తగ్గిందన్నారు. ఉపాధ్యాయులంతా మరింత కృషి చేసి ఎయిడెడ్ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు. రాజమహేంద్రవరం అర్బన్‌లో ఒకప్పుడు ఎయిడెడ్ పాఠశాలలే ఉన్నత స్థాయిలో ఉండేవని, ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రస్తుతం ఎయిడెడ్ ఉపాధ్యాయులు, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ఇటీవల నూతనంగా ఉద్యోగంలో చేరిన వారి జీతాల గురించి, హెల్త్ కార్డుల పరిష్కారం కోసం ఉన్నతాధికారులను త్వరలో కలుస్తామన్నారు. సమస్యల సాధనకు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ ఎపుడూ ముందుంటుందని తెలిపారు. జిల్లా అధ్యక్షులు టి.మార్టిన్ సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో లూథరన్ ఎయిడెడ్ హైస్కూల్ కరస్పాండెంట్ ఎం.ఐ.జయ, ఎపిటిజి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌హెచ్.అమూల్యబాల పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీచర్స్ నేతలు

మట్టి తరలిస్తున్న లారీల అడ్డగింత

ప్రజాశక్తి-రాజానగరం

పగలూ రాత్రీ తేడా లేకుండా మట్టి, ఇసుకను దోచుకోవడమే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి ఆనవాయితీగా మారిందని వైసిపి సిజిసి సభ్యురాలు జక్కంపూడి విజయ లక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం అర్ధరాత్రి రాజానగరం మండలం పాతతుంగపాడు నుంచి అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న 8 టిప్పర్ లారీలను భూపాలపట్నంలో గ్రామస్తులతో కలిసి జక్కంపూడి విజయలక్ష్మి అడ్డుకున్నారు. మూడు గంటలకు పైగా స్థానికులతో కలిసి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం పోలీసులు వచ్చి సంబంధిత లారీలను పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోందన్నారు. ఉచిత ఇసుక అనే పేరు చెప్పి రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం ప్రజలను మభ్య పెడుతోందన్నారు. ఒక యూనిట్ ఇసుక కోసం రూ.వేలల్లో వెచ్చించవలసి వస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజానగరం నియోజక వర్గంలో అరాచకాలు తప్ప, అభివృద్ధి ఎక్కడా కనబడటం లేదన్నారు. సీతానగరం మండలంలో జన సైనికులు మద్యం షాపులోని వాటాలు కేటాయించాలని లేదంటే మద్యం అమ్మకాలు నిరోధిస్తామని బహిర్గతంగా చెబుతుంటే నియోజకవర్గంలో ఎటువంటి పరిస్థితులు ఉన్నాయో అర్థమవుతోందన్నారు. వారికి వాటాల మీద ఉన్న శ్రద్ధ ప్రజల సంక్షేమంపై లేదన్నారు. ఈ కార్యక్రమంలో పంతం దుర్గారావు, తోరాటి సోమరాజు, తోరాటి గోవిందు, మరుకుర్తి వెంకటేశ్వరరావు, రత్నారావు, రాజు, సూరిబాబు, కోడి కోట, అడపా అనిల్, శివ పాల్గొన్నారు.



రోడ్డుపై బైఠాయించిన జక్కంపూడి విజయలక్ష్మి

ఆలోచనలతో పరిశోధన చేయాలి

ప్రజాశక్తి-రాజానగరం

పరిశోధనలు నిరంతరం జరుగుతూ ఒక ప్రాంతానికి పరిమితం కాకుండా విశ్వ జనీనమైన ఆలోచనలతో ముందుకు సాగుతూ ఉండాలని ఆదికవి నన్నయ యూనివర్సిటీ విసి ఆచార్య వై.శ్రీనివాసరావు అన్నారు. యూనివర్సిటీ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో రీసెర్చ్ మెథడాలజీ అనే అంశంపై వర్క్ షాప్‌ను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విసి ఆచార్య వై.శ్రీనివాసరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. నిరంతరం సాధన ద్వారా పరిశోధన సాధ్యం అన్నారు. పులపా సుబ్బారావు మాట్లాడుతూ ఇతిహాసాలైన రామాయణం, మహాభారతం, బైబిల్, ఖురాన్, బౌద్ధ గ్రంథాలపై అనేక పరిశోధన జరగాల్సిన అవసరం ఉందని తెలిపారు. పరిశోధనలు ఒక ప్రాంతానికే పరిమితం అవుతున్నాయని, అపరిమిత దృష్టితో పరిశోధనలు చేయాలన్నారు. ప్రోగ్రాం డైరెక్టర్స్ డాక్టర్ ఎన్.ఉదయభాస్కర్, డాక్టర్ పి.ఉమామహేశ్వరిదేవి మాట్లాడుతూ ఇటువంటి వర్క్ షాప్‌ల ద్వారా విద్యార్థుల్లో పరిశోధన పట్ల ఆసక్తి పెరుగుతుదన్నారు. దీనిలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ప్రిన్సిపల్ ఆచార్య డి.జ్యోతిర్మయి, రిసోర్స్ పర్సన్స్ డాక్టర్ శ్రీరామరాజు, డాక్టర్ జె.రవిశంకర్, ఆచార్య కె.రమణేశ్వరి, అధ్యాపకులు రాజేంద్రప్రసాద్, పద్మవల్లి, రమేష్, అమ్మిరెడ్డి, లలితా రాణి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

భావోద్వేగాల నియంత్రణతో విజయాలు

ప్రజాశక్తి-రాజానగరం

మనస్సు శరీరం భావోద్వేగాలను నియంత్రణ చేస్తున్నప్పుడు అంతర్గతంగా సామర్థ్యం పొంది విజయాలు సాధించవచ్చని ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల అరబిందో సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ ములుగు అన్నారు. రాజానగరం గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం ప్రాంగణం కైట్ ఇంజినీరింగ్ అటానమస్ కళాశాలలో అంతర్గత సామరస్య సాధన అనే అంశంపై శనివారం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో అరబిందో సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ ములుగు మాట్లాడారు. ఒక వ్యక్తి కి రోజుకు 65 నుండి 75 వేల ఆలోచనలు వచ్చే అవకాశం ఉందని దీనిలో మనస్సు ఏకాగ్రతతో కేవలం 8 సెకండ్ల పాటు మాత్రమే ఒక అంశంపై కేంద్రీకరిస్తుందని తెలిపరాఉ. ప్రతి రోజూ ఐదు నిమిషాలు దీర్ఘ శ్వాస, ధ్యానం ద్వారా మనస్సును శాంతింప చేసి ఆలోచనలు తగ్గించవచ్చున్నారు. మనం ప్రతి రోజు తింటున్న ఆహారాన్ని జాగ్రత్తగా ఎంపిక చేసుకోవడం తోపాటు, మొబైల్ ఫోన్ల వినియోగాన్ని తగ్గించుకోవాలని సూచించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. జయానంద కుమార్ శ్రీనివాస్ ములుగును సన్మానించి జ్ఞాపికను అందజేశారు. దీనిలో డైరెక్టర్లు డాక్టర్ టివి.ప్రసాద్, డాక్టర్ ఆర్ఎస్.రాజు, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కేదార్‌నాథ్ మహాపాత్ర, మైనింగ్ విభాగం అధిపతి వినోద్, అరబిందో సొసైటీ శాఖల అధిపతులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో రాష్ట్రస్థాయికి విద్యార్థులు

ప్రజాశక్తి-గోకవరం


రాజమహేంద్రవరం ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్లో జిల్లాస్థాయిలో శనివారం జరిగిన ఎస్‌జిఎఫ్ గేమ్స్‌లో అథ్లెటిక్స్ అండర్-14, అండర్-17 జిల్లాస్థాయి సెలక్షన్స్‌లో ఎపిఆర్ స్కూల్ భూపతిపాలెం విద్యార్థులు హవా కొనసాగిందని పాఠశాల ప్రిన్సిపల్ బి.రవి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ అండర్-14లో బి.రిషికేష్ (డిస్కస్ 400మీ), ఎ.ధనుష్ (600మీ), ఒ.మనోజ్ కుమార్ (80 మీటర్ల హర్డిల్స్) విభాగాలలో ద్వితీయ స్థానాలు సాధించారన్నారు. అండర్ -17లో ఎ.లవరాజు(3000మీ), ఎల్.రామ్ నాయుడు 100మీ (హర్డుల్స్), అజయ్ కుమార్ (400మీ, 200మీ), ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యారని తెలిపారు. విజయం సాధించిన విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన పిఇటి సుధను ప్రిన్సిపాల్ బి.రవి అభినందించారు. తోటి ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు నవంబర్ 05న శ్రీకాకుళంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని ప్రిన్సిపాల్ రవి తెలిపారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-కడియం

ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి శనివారం పలు పనులకు శంకుస్థాపన చేశారు. కడియంలోని పడాల వారి వీధిలో రూ.28 లక్షలతో నిర్మించే సిమెంటు రోడ్డు, దళితవాడలో రూ.ఐదు లక్షలతో నిర్మించే డ్రైన్ కల్వర్టు, స్థానిక మేకల దెబ్బ నుండి చల్లా వారి వీధి వరకు రూ.45 లక్షలతో నిర్మించే సిమెంట్ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం-4 భవనాన్ని ప్రారంభించారు. అనంతరం వేమగిరి గ్రామంలో పలు అభివద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు. ఈ కార్యక్రమంలో కడియం సర్పంచ్ మోసిగంటి సత్యవతి, ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, వేమగిరి మాజీ సర్పంచ్ డాక్టర్ వెలుగుబంటి వెంకటాచలం, ఎంఆర్ పాలెం సర్పంచ్ అన్నం దేవుల చంటి, కడియపులంక సర్పంచ్ పాఠంశెట్టి రాంజీ, వైస్ ఎంపీపీ పంతం గణపతి, ఎంపిడిఒ రమేష్ పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



విరివిగా టిడిపి సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-గోకవరం, పెరవలి

ప్రతి ఒక్కరూ టిడిపి సభ్యత్వం నమోదు చేసుకోవాలని తద్వారా కుటుంబానికి అండగా ఉంటుందని పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు, మాజీ జెడ్‌పి చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు. శనివారం ఆయన గోకవరం మండలం తంటికొండ, గాదెలపాలెం, ఇటుకాయలపల్లి, కృష్ణునిపాలెం గ్రామాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తంటికొండ గౌరీదేవి ఫంక్షన్ హాల్లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నవీన్ ప్రారంభించారు. ముందుగా వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి బత్తుల సత్తిబాబుకు మొదటి సభ్యత్వం అందించారు. అనంతరం మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఎవరికైనా ప్రమాదం జరిగితే ఆ కుటుంబానికి అండగా చంద్రన్న బీమా రూ.ఐదు లక్షలు, సభ్యత్వం తీసుకున్న వారికి రూ.రెండు లక్షలు అందించే వారని తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో ఎవరికీ బీమా సౌకర్యం కల్పించలేదని తెలిపారు. మళ్లీ మన ప్రభుత్వంలో టిడిపి సభ్యత్వం తీసుకున్న వారికి రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పిస్తుంన్నట్టు తెలిపారు. చంద్రన్న బీమా కూడా తొందరలోనే అమలు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న పెళ్ళికానుకకు గ్రామాల్లో అందరూ సహకరించి నియమ నిబంధనలు అందరికీ తెలపాలని కోరారు. ఎంఎల్‌సి ఎన్నికలకు అభ్యర్థిని ప్రకటించడంలో జ్యోతుల నెహ్రూ కీలకపాత్ర పోషించారని మనందరం కష్టపడి పట్ట భద్రుల ఓట్లు నమోదు చేయించి అభ్యర్థి రాజశేఖర్ గెలుపునకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌విఎస్.అప్పలరాజు, కన్నబాబు, భరత్ బాబు, మంగ రౌతు రామకృష్ణ, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, జనపరెడ్డి బాబు, బదిరెడ్డి అచ్చన్న దొర, పాలూరి బోస్ బాబు, అనుకూల శ్రీకాంత్, అడబాల వెంకటేశ్వరరావు, నీలం శ్రీను, బదిరెడ్డి బాబి, దాసరి సీతారామకృష్ణ, పెద్దాడ వెంకన్న దొర, గునిపే భరత్ పాల్గొన్నారు. పెరవలి మండలం తీపర్రు గ్రామలో పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని పార్టీ మండల అధ్యక్షుడు అతికాల రామకృష్ణమ్మ, కంటిపూడి సూర్యనారాయణ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపాటి సత్య రాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మాక్ పోలింగ్‌లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

పాఠశాల విద్యార్థులకు మాక్ పోలింగ్

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

పిఎంశ్రీ స్కూల్స్ సౌజన్యంతో దేశ్ అప్నాయన్ సంస్థ ద్వారా యాక్టిజన్ క్లబ్ శనివారం మాక్ పోలింగ్ ఏర్పాటు చేశారు. ప్రతి నెలా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ప్రధాన మంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా (పిఎంశ్రీ), సత్యవాడ ఉన్నత పాఠశాల సోషల్ ఉపాధ్యాయులు పిఎస్‌వి.సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ క్లబ్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్‌ను ఎన్నుకునేందుకు 6వ తరగతి విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించారు. నిజమైన ఎన్నికలను తలపించే విధంగా జరిగిన ఎన్నికలో ప్రెసిడెంట్‌గా కళ్యాణం రాజు, వైస్ ప్రెసిడెంట్‌గా జి.ప్రవీణ్ కుమార్ విజయం సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల పిటిఎ కమిటీ చైర్మన్ జానా నాగబాబు ఉత్తమ పౌరులుగా వ్యక్తులు వృద్ధి చెందాలంటే, పాఠశాల స్థాయి నుండి ఇటు వంటి అవగాహన చాలా అవసరమన్నారు. క్లబ్ యాక్టివిటీస్‌ను కొనియాడారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి - రాజానగరం

మండలంలోని తూర్పుగోనగూడెం జాతీయ రహదారిపై శనివారం జరిగిన ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. రాజమహేంద్రవరం నుంచి మురారి వైపు వెళుతున్న ఐచర్ వ్యాన్ జాతీయ రహదారి ఐఎస్‌టిఎస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల దాటిన తర్వాత జంక్షన్‌లో తిరిగి రాజమహేంద్రవరం వైపునకు యూటర్న్ తీసుకున్నాడు. ఈలోగా గండేపల్లి వైపు నుంచి రాజమహేంద్రవరం వైపు వెళుతున్న కారు ఐచర్ వ్యాన్‌ను వేగంగా ఢీ కొంది. దీంతో కారులో ప్రయాణిస్తున్న మాట్టే వెంకటరమణ(26) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు రాజమహేంద్రవరం చెందిన వాడుగా పోలీసులు గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదాల్లో పలువురికి గాయాలు

ప్రజాశక్తి - గండేపల్లి, తాళ్లరేవు

గండేపల్లి మండలంలోని తాళ్లూరు గ్రామ శివారున శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి గాయాలపాలయ్యాడు. హైవే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..తునికి చెందిన కె.సత్యనారాయణ ద్విచక్రవాహనంపై రాజమహేంద్రవరం వెళ్తుండగా తాళ్లూరు శివారున ఉన్న డివైడర్ వద్ద లారీ యూ టర్న్ తీసుకునే క్రమంలో లారీని ఢీకొట్టి డివైడర్‌పై పడిపోయాడు. ఈ ప్రమాదంలో అతను తీవ్రంగా గాయపడ్డాడు. హైవే పోలీసులకు సమాచారం రావడంతో వారు హుటాహుటీన సంఘటనా ప్రాంతానికి వచ్చి క్షతగాత్రుడిని రాజానగరం జిఎస్‌ఎల్ ఆసుపత్రికి 108లో తరలించారు.అలాగే తాళ్లరేవు సూర్య హాస్పిటల్ ఎదురుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయాలపాలయ్యారు.కోరంగి ఎస్‌ఐ పి.సత్యనారాయణ శని వారం తెలిపిన వివరాల మేరకు.. హాస్పిటల్ పక్కన ఉన్న ఐస్ ఫ్యాక్టరీ నుంచి ఖాళీ కంటైనర్ లారీ వేగంగా రోడ్డుపైకి రావడంతో యానాం నుంచి మోటార్ సైకిల్‌పై పెద్దాపురం వెళ్తున్న వ్యక్తులు కంటైనర్‌ను ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో పెద్దాపురంకు చెందిన బుర్ర అనిల్‌కు తీవ్ర గాయాలు కాగా, మేక రాజేష్‌కు స్వల్ప గాయాలయ్యాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

అగ్ని ప్రమాదంలో వృద్ధురాలి మృతి

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక జగ్గంపేట రోడ్డులోని రాజీవ్ కాలనీలో శనివారం జరిగిన అగ్ని ప్రమాదంలో తాటాకు ఇళ్లు దగ్ధం అయింది. అగ్నిప్రమాదం వార్త తెలిసిన వెంటనే అగ్నిమాపకధికారి శ్రీహరి జగన్నాథ్ ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బంది హుటాహుటీన సంఘటన ప్రాంతానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అనంతరం గుడిసె లోపల పరిశీలించగా కనకాల బూరమ్మ(75) తీవ్రగాయాలతో పడి ఉన్నట్లు గుర్తించారు. ఆమెను బయటకు తీసుకొచ్చి పరిశీలించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు అగ్నిమాపక సిబ్బంది గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ మౌనిక తెలిపారు.

బాణసంచా తయారీ కేంద్రాలపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - పెద్దాపురం, కరప

పెద్దాపురం పట్టణ శివారు పాండవుల మెట్ట సమీపంలో ఒక ఇంటిలో ఎటువంటి అనుమతులు లేకుండా బాణసంచా తయారు చేస్తున్నట్లు సమాచారం తెలుసుకుని ఎస్‌ఐ వి.మౌనిక ఆధ్వర్యంలో పోలీసులు శనివారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సుమారు రూ.15 వేలు విలువ చేసే మతాబాలు, టపాసులు స్వాధీనం చేసుకుని ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. అలాగే కరప మండలం గొర్రిపూడి గ్రామంలోని అనుమతులు లేకుండా తయారు చేస్తున్న బాణాసంచాను సీజ్ చేసినట్లు కరప ఎస్‌ఐ సునీత తెలిపారు. ముందస్తుగా వచ్చిన సమాచారంతో ఎటువంటి అనుమతులు లేకుండా బాణసంచా తయారు చేస్తున్న గండి దుర్గాప్రసాద్ అను వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద అనధికారకంగా కలిగి ఉన్న మందు గుండు సామాగ్రిని సీజ్ చేశారు. ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

పరిశుభ్రతపై అవగాహన

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని సూరంపాలెం జడ్‌పి ఉన్నత పాఠశాలలో శనివారం ఆదిత్య యూనివర్శిటీ యూత్ రెడ్ క్రాస్ యూనిట్ మహిళా వాలంటీర్‌ల ఆధ్వర్యంలో పరిశుభ్రతపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఆడపిల్లలకు సానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రమీల ఆడపిల్లల లైఫ్ స్టైల్, ఆహార పద్ధతుల పై అవగాహన కల్పించారు. ఆడపిల్లల సందేహాలను తీర్చేందుకే ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినటు యూత్ రెడ్ క్రాస్ యూనిట్ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ పి.శివకుమార్ తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్‌పై జిల్లా స్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను సమీక్షించారు. ఇప్పటివరకూ పరిష్కరించిన దరఖాస్తులు, పరిష్కరించినవి సంతృప్తికరంగా ఉన్నయా? లేవా? ఇంకా ఎన్ని అర్జీలను పరిష్కరించాలి, పరిష్కరించక పోవడానికి గల కారణాలను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలన్నారు. ఈ సమావేశం ప్రతి వారము నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ప్రతి ఒక్క ఫిర్యాదును పరిశీలించడం జరుగుతుందనితెలిపారు. వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ధరలు భగ భగ... దీపావళి వెలుగులు వెల వెల

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

చుక్కలనంటుతున్న ధరలు సామాన్యులకు దీపావళి కాంతులను దూరం చేసేలా మారాయి. ఒక వైపుకూరగాయల ధరలు... మరో వైపు నిత్యావసర సరుకుల ధరలు కొనుగోలు దారులకు చుక్కలు చూపిస్తున్నాయి. కిలో టమోటా రూ.80కి చేరిన విషయం విదితమే. ప్రభుత్వం రైతు బజార్లలో రూ.50కే కేజీ అంటూ చేసిన ఆర్భాటపు ప్రచారాలు నేతి బీర చందంగా మారాయి. జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరంలో సైతం ప్రారంభించిన రెండో రోజు నుంచే అత్యధిక రైతు బజార్లలో సబ్సిడీ టమోటాలు పరిమితంగా విక్రయాలుజరుగుతున్నాయి. దీంతో కొనుగోలు దారులు బహిరంగ మార్కెట్లో అధిక ధరలకు కొనుగోలు చేయలేక అవస్థలు పడుతున్నారు. చిక్కుడు కాయలు సైతం కిలో రూ.100 మార్కు దిగిరానంటున్నాయి. ఇతర కూరగాయలు సైతం కిలో రూ.50 పైమాటే. ఇపుడే ధరలు ఇలా ఉంటే కార్తీక మాసంలో చుక్కలనంటుతాయనే ఆందోళన కొనుగోలుదారులలో వ్యక్తమవుతోంది. మరోవైపు సన్న బియ్యం ధరలూ రూ.70లకు చేరాయి. ఇక పిండివంటల సంగతి సరేసరి. మినపప్పు, వంటనూనెలు, ఇతరత్రా వంట సామగ్రి సైతం చుక్కలనంటుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ఉచిత గ్యాస్ పథకం అమలుకు రంగం సిద్ధం చేయటం కొంత ఆశాజనకమైన పరిస్థితులున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఎంతమందికి వర్తింస్తుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

నూతన మద్యం పాలసీలో మందుబాబుల జేబులకు చిల్లు

కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన మద్యం పాలసీ మందుబాబులకు చిల్లుపెడుతోంది. జిల్లావ్యాప్తంగా ప్రైవేట్ వైన్ షాపులు ఏర్పాటైన విషయం విదితమే. అయితే కేవలం ప్రారంభమైన 10 రోజులకే నిర్వాహకులు నిబంధనలకు నీళ్లొదిలేశారనే ఆందోళన వ్యక్తమవుతోంది. అత్యధిక వైన్ షాపులలో ఎంఆర్‌పి ధరలకు అదనంగా రూ.20 చొప్పున విక్రయాలు జరుగుతున్నాయి. సమయ పాలన గాడి తప్పడంతో బార్ అండ్ రెస్టారెంట్‌ల ఆదాయానికిగండి పడింది. దీంతో అనివార్యంగా బార్ రెస్టారెంట్‌ల నిర్వకులు అనివార్యంగా ధరలు తగ్గించారు. ఓ వైపు బార్ అండ్ రెస్టారెంట్లు మరోవైపు వైన్ షాపులు పోటీ పడి మందుబాబులను ఆకర్షించడం విస్తుగొలుపుతోంది. అనేక ప్రజాకర్షణ హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆచరణలో ఒకొక్కటి విఫలమవటం విమర్శలకు దారి తీస్తోంది. ఉచిత ఇసుక విధానం ఒక ఉదాహరణగా నిలుస్తోంది. భవన నిర్మాణ రంగంలో పనిచేసే 26 రంగాల కార్మికులకు ఇప్పటికీ పూర్తి



స్థాయిలో ఉపాధి లభించకపోవటానికి ఇసుక కొరతే ప్రధాన కారణమవుతోంది. ఇప్పటికైనా అధికార యంత్రాంగం ప్రజల ఉపాధి అవకాశాలపై దృష్టిపెట్టాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది.

ఫీవర్ ఫియర్

జిల్లాలో సీజనల్ జ్వరాలు, ఇతర ఇన్‌ఫెక్షన్‌లు పడగ విప్పుతున్నాయి. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా పారిశుధ్య నిర్వహణ అధ్వానంగా మారింది. దీంతో దోమలు విజృంభించటంతో ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. గత వారం రోజులలో ఉమ్మడి జిల్లా కేంద్రాలలోని ప్రభుత్వ ఆస్పత్రులు కిట కిటలాడుతున్నాయి. పల్లెల్లో వైద్య సౌకర్యాలు పూర్తి స్థాయిలో అందుబాటులో లేకపోవటంతో రోగులు ప్రైవేటు వైద్యులను ఆశ్రయిస్తున్నారు. దీంతో రక రకాల పరీక్షల పేరుతో ప్రైవేటు ఆస్పత్రుల యాజామాన్యాలు సామాన్యుల జేబులకు చిల్లుపెడుతున్నాయి. వైద్య ఆరోగ్య శాఖ యంత్రాంగం జ్వరాల నియంత్రణకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టినప్పటికీ ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదని ప్రజలతో పాటు ఆరోగ్య శాఖ సిబ్బంది సైతం అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్యం చేరువ చేయటంతో పాటు పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యుత్ వినియోగదారులకు షాక్

విద్యుత్ వినియోగదారులకు నూతన ప్రభుత్వం షాకిచ్చేందుకు సిద్ధమైంది. స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు వేస్తున్న అడుగులు సామాన్యుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు ఒక ప్రవేట్ ఏజెన్సీ రాజమహేంద్రవరంలో ఇంటర్వ్యూలుసైతం నిర్వహించింది. ఈ ఇంటర్వ్యూలకు వేలాది మంది అభ్యర్థులు క్యూ కట్టారు. అయితే విద్యుత్ శాఖ పర్యవేక్షణలో వీరంతా విధులు నిర్వహిస్తారని సమాచారం. డిసెంబరు నుంచే స్మార్ట్ మీటర్‌ల ఏర్పాటు చేస్తే ఇక ప్రి పెయిడ్ కరెంటు వాడాల్సిందే. తొలుత నగదు చెల్లించి ఆపై విద్యుత్ వినియోగించే పరిస్థితులు దుస్థితి రానుందనే ఆందోళన వినియోగదారుల్లో వ్యక్తమవుతోంది.

పశుగణనకు రైతులు సహకరించాలి


వాడపాలెంలో పశుగణన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఎల్‌ఎ బండారు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన పశుగణనకు రైతులు, గ్రామస్తులు సహకరించాలని ప్రజాప్రతినిధులు, అధికారులు కోరారు. ఈ సందర్భంగా పశుగణన పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు.

కొత్తపేట: అఖిల భారత పశు గణన ప్రారంభం సందర్భంగా పోస్టర్‌ను పశు సంవర్ధక శాఖ అధికా రులతో కలిసి కొత్తపేట ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు వాడపాలెం కార్యాలయం వద్ద శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పశు గణన కార్యక్రమం ప్రారంభమైందని అందరూ ఈ కార్యక్రమానికి సహకరించాలని కోరారు. అక్టోబర్ 25, నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు జరిగే ఈ పశుగణన కార్యక్రమం భవిష్యత్తులో పశు పోషణ రంగంలో పలు పథకాల రూపకల్పనకు, మందులు, టీకాలు, నట్టల నివారణ మందుల లభ్యతకు దోహదం చేస్తుందని తెలిపారు. ఈ పశుగణన కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ.1.50 కోట్ల కుటుం బాలకు చెందిన పశువుల వివరాలు సేకరించి ఆన్‌లైన్, వెబ్ అప్లికేషన్‌లో నమోదు చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్,బండారు బుల్లితాత, యల్లమెల్లి జగన్మోహన్, రెడ్డి తాతాజీ,వాసంశెట్టి సత్యానారాయణ, రొట్ట రమణ మరియు పశుసంవర్ధక ఉద్యోగులు,పశువైద్యులు పాల్గొన్నారు.

అమలాపురంరూరల్: పశు గణన యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఇంటింటా పశు వైద్య సిబ్బంది పశుగణన సర్వే నిమిత్తం వచ్చినప్పుడు గణనకు రైతులు, గ్రామస్తులు సహకరించాలని సర్పంచ్ నక్కా అరుణకుమారి కోరారు. ఈ మేరకు శనివారం అమలాపురం మండలం కామనగరువు పంచాయతీ కార్యాలయం వద్ద పశుగణనకు సంబందించిన పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో గేదెలు, ఆవులు, మేకలు, పందులు, కోళ్ళ తదితర 16 రకాల పెంపుడు జంతువులు ఎన్ని ఉన్నాయన్న దాని పై వివరాలను సేకరిస్తారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నక్క చంద్ర శేఖర్, గ్రామ కార్యదర్శి సూరపరాజు, ఆదినారాయణ, సచివాలయం సిబ్బంది,వెటర్నరీ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.


కామనగరువులో పశు గణన పోస్టర్‌ఆవిష్కరిస్తున్న సర్పంచ్ తదితరులు

అప్పనపల్లిలో పవిత్రోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి -మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి ఆలయములో ఆలయ సహాయ కమిషనర్ ఎం.సత్యనారాయణ రాజు పర్యవేక్షణలో శనివారం పవిత్రోత్సవాలు ప్రారంభమయ్యాయి. సుప్రభాత సేవ అనంతరం స్వామివారికి తొలి హారతి ఇచ్చారు. పంచారాత్ర ఆగమానుసారం సోమవారం వరకు మూడు రోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తారన్నారు. కనక సాయి భక్తి సమాజం అక్కిరాజు శ్రీనివాస్ బందము (రామచంద్రపురం)వారికే భజన కార్యక్రమం నిర్వహించారు. పవిత్రోత్సవాలు సందర్భంగా ఆలయాన్ని సర్వహంగులతో తీర్చిదిద్దారు.

మందేశ్వర స్వామి ఆదాయం రూ.2 లక్షలు

ప్రజాశక్తి - కొత్తపేట

మందపల్లి గ్రామంలో మందేశ్వర స్వామికి నిత్యాన్నదానానికి విరాళాలు, అభిషేకాలు ద్వారా శనివారం రూ.2లక్షల 12వేల ఆదాయం లభించిందని ఉప కమిషనర్, ఇఒ నల్లం సూర్య చక్రధర రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం కావడంతో భక్తుల అత్యధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, తైలాభిషేకములు నిర్వహించారు. స్వామి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదానానికి పాలకొండకు చెందిన కె.వెంకటరమణమూర్తి రూ.25,100, ఐఎఎ యూత్ సర్వీసెస్ కమిషనర్ శారదా దేవి కుటుంబ సభ్యులతో రూ.5,116, హైదరాబాద్‌కు చెందిన ఆర్‌వి.కష్ణమూర్తి రూ.5,116 సమర్పించారు వీరికి దేవస్థానం మర్యాదలతో స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు. . స్వామివారికి తైలాభిషేకం రూపేణా రూ.1,53,605 మరియు నిత్య అన్నదానానికి రూ.59,291 విరాళాలుగా మొత్తం రూ.2,12,896 ఆదాయం వచ్చిందని సూర్య చక్రధర రావు ప్రకటనలో తెలిపారు

అయోడిన్ లోపంపై అవగాహన

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లిలో గర్భిణులు, తల్లులకు అయోడిన్ లోపంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నవచైతన్య యువజన సంఘం డైరెక్టర్ విజయనిర్మల మాట్లాడారు. అయొడైజ్డ్ ఉప్పును తీసుకోవడం వల్ల థైరాయిడ్ సంభందిత వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చన్నారు అయోడిన్ లోపం వల్ల అనేక అనర్థాలు జరుగుతాయన్నారు. అయోడిన్ లోపం వల్ల తక్కువ బరువుతో పిల్లలు పుట్టడం గర్భస్రావం వంటివి జరుగుతాయన్నారు. నాడీ వ్యవస్థ అభివృద్ధికి అయోడిన్ కీలకం అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ ఆంజనేయులు, గర్భిణులు, తల్లులు పాల్గొన్నారు.

బాపూజీ మరణం పట్ల సంతాపం

ప్రజాశక్తి-చాగల్లు

కొవ్వూరు సీనియర్ జర్నలిస్ట్ గంధం పూజ్య నరసింహ బాపూజీ మృతికి పలువురు సంతాపం తెలిపారు. కొవ్వూరు ప్రెస్ క్లబ్‌కు ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. చాగల్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జొన్నకూటి వరప్రసాద్, జె.కృష్ణమూర్తి, వివి.వెంకట్రావు, కెవి.సత్యనారాయణ, ఎన్.దుర్గాప్రసాద్, వై.వాసు, వి.హరి ప్రసన్న సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

రెవెన్యూ గ్రామ సభల్లో రైతుల సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో రెవెన్యూ గ్రామసభలు శనివారం పలుచోట్ల నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు.

కపిలేశ్వరపురం: మండలంలోని వెదురుమూడి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో శనివారం రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. గ్రామ ఉప సర్పంచ్ చంద్రు అచ్యుత రామారావు అధ్యక్షతన జరిగిన సభలో తహశీల్దార్ పి.చిన్నారావు పాల్గొని మాట్లాడారు. రీ సర్వేలో పొరపాట్లను సరిదిద్దేందుకే రెవెన్యూ గ్రామసభలు నిర్వహిస్తున్నామని, వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం రైతుల నుంచి వివిధ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో బోణం నాని బాబు, కార్యదర్శి వై శారద, గ్రామ విఆర్‌ఒ ప్రసాద్, రెవెన్యూ అధికారులు, విఆర్‌ఒలు, సచివాలయ సిబ్బంది, రైతులు తదితరులు, పాల్గొన్నారు.

ఆత్రేయపురం: రెవెన్యూ గ్రామసభల ద్వారానే రైతు సమస్యలు పరిష్కారం అవుతాయని తహశీల్దార్ టి. రాజేశ్వరరావు అన్నారు. శనివారం మండలంలోని లొల్ల పంచాయతీ వద్ద తహశీల్దార్ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో సిబ్బందితో గ్రామ రెవెన్యూ సభ నిర్వహించారు. ఈ సభలో రైతులు తమ భూ సమస్యలపై ఫిర్యాదులు దరఖాస్తుల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రైతుల నుండి 13 అర్జీలు వచ్చాయని వాటిని త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాయల జగన్నాథం. గ్రామ నాయకులు ముక్క వల్లి రామం, విఆర్‌ఒ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



వెదురుమూడి రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న తహశీల్దార్ చిన్నారావు

పంచాయతీ చెరువు అభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి - మామిడికుదురు

అమృత సరోవర్‌లో భాగంగా పంచాయతీ చెరువుని అభివృద్ధి చేయాలని చర్యలు చేపట్టాలని నిర్ణయించామని సర్పంచ్ అడబాల రామ సత్యనారాయణ (తాతకాపు) అన్నారు. లూటుకుర్రు పంచాయతీ కార్యాలయంలో శనివారము ఉపాధి హామీ గ్రామ సభ జరిగింది 2025 -26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి చేపట్టే పనులకు ప్రతిపాదనలు స్వీకరించారు. రూ.45 లక్షల వ్యయంతో 39 పనులు చేపట్టాలని నిర్ణయించారు ఈ కార్యక్రమంలో ఎపిఒ రమేష్ బాబు, ఎంపిటిసి సభ్యుడు నామన వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి సూర్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

జాబ్ కార్డ్ ఉన్న వారికి పనులు కల్పించాలి

ప్రజాశక్తి- కపిలేశ్వరపురం

ఉపాధి హామీ చట్టంలో లో జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి పనులు కల్పించాలని గ్రామ సర్పంచులు వాసంశెట్టి సునీత విష్ణుమూర్తి, దాసి మీనా కుమారి ఈశ్వరరావు,లు అన్నారు. శనివారం మండలంలోని మాచర, వల్లూరు, గ్రామ పంచాయతీల కార్యాలయాల వద్ద గ్రామ సర్పంచులు అధ్యక్షతన జరిగిన ఉపాధి గ్రామ సభలో వారు మాట్లాడారు .ఈ సందర్భంగా ఎన్‌ఆర్‌ఇజిఎస్ టిఎ. లోవరాజు మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరం సంబంధించి గ్రామాల్లో గుర్తించిన ఉపాధి హామీ పనుల ప్రణాళికను గ్రామ సభల్లో చదివి వినిపించారు. గ్రామ పరిధిలో చేపట్టబోయే మొక్కల పెంపకం, ఉద్యానవన పంటలు, పంట కాలువలు, బోదెలు, చెరువులు, మట్టి రోడ్లు, తదితర వాటికి సంబంధించి మాచర లో రూ.68 లక్షల అంచనా వ్యయంతో 65 పనులు, వల్లూరులో రూ.48 లక్షలతో 82 పనులు, గుర్తించినట్లు ఆయా ఫీల్డ్ అసిస్టెంట్లు శివకుమార్, రాణి చాందిని తెలిపారు. ఈ పనుల వివరాలను ఉన్నతాధికారులకు నివేదించనన్నట్లు టెక్నికల్ అసిస్టెంట్ లోవరాజు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ అడపా వేణు బాబ్జి గుడాల జయబాబు, బడుగు నల్ల బాబు, మట్టపర్తి శ్రీరామమూర్తి, జిత్తుక శ్రీను, వల్లూరి వీరబాబు, గుణ్ణం సుబ్బరాజు, గ్రామ కార్యదర్శులు చిన్నబాబు, కె.సత్తిబాబు, టెక్నికల్ అసిస్టెంట్లు టి.లోవరాజు, పి.రజిత్ సింగ్, ఫీల్డ్‌అసిస్టెంట్లు శివకృష్ణ , రాణిచాందిని, ఉపాధి మెట్లు, కూలీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.


ఉపాధి గ్రామ సభలో మాట్లాడుతున్న టిఎలు లోవరాజు, రజిత్ సింగ్



పాల్గొన్న జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు

ఆకట్టుకున్న సంచార వైజ్ఞానిక ప్రదర్శన

ప్రజాశక్తి-ఐ.పోలవరం

మండలకేంద్రం వద్ద ఉన్న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, పిఎం శ్రీ హైస్కూల్ ప్లస్, ఐ. పోలవరానికి చెందిన పాఠశాలలో విద్యార్థులకు శనివారం సంచార వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. అమలాపురం బైర్రాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ, బెంగుళూరు సంస్థ వారు ఈ ప్రదర్శన శనివారం నిర్వహించారు. జన్యు సంక్రమణం, జన్యురుగ్మతలు, జన్యుమార్పులు, ఉత్పరివర్తనాలు, హీమోఫీలియా వంటి అనేకవిషయాలు గురించి బయోలజీ టెక్నీషియన్స్ జి.ప్రవీణ్ రాజు, బి.రామకృష్ణ, ఎ.రామకృష్ణ, పి.కృష్ణ , యస్ తిరుసెల్వం, పలు విషయాలు ప్రదర్శన ద్వారా తెలియజేశారు. విద్యార్థులతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీధి సురేష్ బాబు, పి. పాపారావు, ఆకుల వెంకటేశ్వరరావు, బయోలజీ టీచర్ మొల్లేటి శాంత కుమార్, అగ్రికల్చరల్ ఒకేషనల్ టీచర్ జి.రమ్య , ఆటోమోటివ్ ఒకేషనల్ కె. సతీష్ పాల్గొన్నారు.

గొర్రెలకు నట్టల నివారణ మందు పంపిణీ

ప్రజాశక్తి - కొత్తపేట

మండలంలోని వాడపాలెం గ్రామంలో శనివారం మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎన్. రేవంత్ కుమార్ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హజరైన ఏరియా పశువైద్యశాల, కొత్తపేట సహాయ సంచాలకులు(ఎడి) డాక్టర్ సిహెచ్.వెంకటనారయణ మాట్లాడుతు సన్నజీవాలకు నట్టల మందులు క్రమం తప్పకుండా వేయించు కావాలన్నర. తద్వారా జీవాలకు వ్యాదులు సోకకుండా ఉంటుందని, అలాగే వాటి పెంపకంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి గొర్రెలు, మేకల పెంపకం దారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయినవిల్లి మండల పశువైద్యాఆధికారిని డాక్టర్ సుభశ్రీ, వాడపాలెం గ్రామ పశు సంవర్ధక సహాయకుడు బీర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురంలో అన్నదానం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం ఒడల రేవు వద్ద కొలువైయున్న శ్రీ విజయ దుర్గ అమ్మవారి ఆలయం వద్ద శనివారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దసరా ఉత్సవాలు ముగింపు సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ అన్నదాన కార్యక్రమానికిక గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.


గెద్దెనపల్లి సర్పంచును సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

సేవా మిత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో సర్పంచ్‌కు సన్మానం

ప్రజాశక్తి - కాట్రేనికోన

సేవా మిత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉత్తమ సర్పంచిగా అవార్డు తీసుకున్న గెద్దనపల్లి సర్పంచ్ దంతులూరి సీతారామకష్ణంరాజును ఘనంగా సన్మానించారు. కాట్రేనికోన మండలం గెద్దనపల్లి గ్రామ సర్పంచ్ దంతులూరి సీతారామకష్ణం రాజుకు ఇటీవల ఉత్తమ పంచాయతీ సర్పంచ్ అవార్డు రాగా ఆయనను 1989-90 బ్యాచ్ పూర్వపు విద్యార్థులచే నడపబడుతున్న సేవామిత్ర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అధ్యక్షుడు దాకమారి నాగ మణేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. సేవా మిత్ర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్రస్ట్ అధ్యక్షుడుని, ట్రస్ట్ సభ్యులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జవ్వాది దుర్గాప్రసాద్, వెంట్రు ప్రసాద్, కోటిపల్లి సత్యనారాయణ, చెల్లూరి రాజబాబు, ఎలిపే వెంకటేశ్వరరావు, కముజు రాంబాబు, కాట్రు అప్పారావు పాల్గొన్నారు.

ప్రజలకు చేసే సేవలతోనే గుర్తింపు

ప్రజాశక్తి - కాజులూరు

ప్రజలకు అందించిన సేవలతోనే తగిన గుర్తింపు లభిస్తుందని గొల్లపాలెం సర్పంచ్ పోతురాజు ప్రసన్నమౌనిక అన్నారు. శనివారం గొల్లపాలెం సచివాలయం ఆవరణలో బదిలీపై వెళ్లిన విఆర్‌ఒ ఈశ్వరరావును సిబ్బంది ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాడి భువనేశ్వరి, విఆర్‌ఒ శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగంపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

అమలాపురం శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ఉన్నతమైన చదువులతో పాటు వ్యవసాయ రంగంపై దృష్టి సారించాలని సాఫ్ట్వేర్ రంగంలో పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన కోనసీమ వాసి కాంద్రేకుల జగదీష్ అన్నారు. శనివారం కళాశాలలో ప్రిన్సిపల్ కే మనోహర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జగదీష్ చేతుల మీదుగా వ్యవసాయ అనుబంధ రంగాలలో శాస్త్రీయ పద్ధతిలో అభివద్ధి చేయడానికి ఉపయోగపడుతున్న ఒడబ్ల్యూడిసి ద్రావణాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు డాక్టర్ రాయుడు శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ ఏ ఉద్యోగం దొరకకపోయినా రైతుగా మారాలని ఆకాంక్షించారు. నేషనల్ అవార్డు గ్రహీత కరాటం ప్రవీణ్ మాట్లాడుతూ చదువుతోపాటు వివిధ రకాల పంట ఉత్పత్తులతో లాభాలు గడించవచ్చునని అన్నారు. వ్యవసాయ రంగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న జెకె టీం ను ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, విద్యార్థిని విద్యార్థులు,అధ్యాపక బందం అభినందించారు. ఈ కార్యక్రమంలో చోడే జాన్ పాల్,యాలంగి వరప్రసాద్,ఏ రత్నవానీ,దివ్య,సంసోన్,కే శ్రావణ్ దిలీప్, స్నేహిత, సూర్య కుమారి,శ్రీనివాస్, శ్రీలక్ష్మి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

29న కె.పెదపూడిలో పంట జాతర

ప్రజాశక్తి - అంబాజీపేట

కె.పెదపూడిలో ఈనెల 29 మంగళవారం ఉదయం 8 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు రాజరాజేశ్వరి రావులమ్మ అమ్మవారి పంట జాతర మహోత్సవరం నిర్వహిస్తారనినివారం ఆలయ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. మార్టేరు వారిచే బుట్ట బొమ్మలు, గొర్ర గేదెలు, ముక్తేశ్వరం వారిచే చండీ మేళం(కేరళ వాయిద్యాలు), కె.పెదపూడి వారిచే శక్తి వేషాలు, మడుపల్లి వారిచే గారడీ డాన్స్, హైదరాబాదు మహిళలచే బోనాలు డ్యాన్స్, గంగలకుర్రు వారిచే తీన్మార్ డబ్బులు, గరగ నత్యాలు, ప్రత్యేక ఆకర్షణగా ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 11 గంటల నుంచి పరగంగ నైవేద్యం నిర్వహిస్తారన్నారు.